కోళ్ల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రతి మండలానికి ఒక కోళ్ల పెంపకం యూనిట్
- కలెక్టర్ బదావత్ సంతోష్

అచ్చం పేట, జూన్ 12: జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలానికి ఉపా ధిహామీ పథకం ద్వారా కోళ్ల పెంపకానికి యూనిట్లు మంజూరు చేయడం జరి గిందని, కోళ్ల పెంపకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. గురువారం అమ్రాబాద్ మండలంలో మన్ననూర్‌లో లబ్ధిదారుడు పర్వతాలుకు ఉపాధి హామీప థకం ద్వారా మంజూ రైన కోళ్ల పెంపకం నిర్మాణ షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుడితో కలెక్టర్ మాట్లాడుతూ కోళ్ల పెంపకం షెడ్డు నిర్మాణ పనులను ఒక మాసంలో పూర్తిచేసి కోళ్ల పెంపకాన్ని ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఒక్కొ షెడ్డులో వెయ్యి కోళ్ల పిల్లల పెంపకం జరి గేలా షెడ్డు నిర్మాణాలు చేయాలని సూచించారు. కోళ్ల పెంపకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ యూనిట్లు ఉపాధి హామీ పథకం మెటీరియల్ కంపోండ్ ద్వారా మంజూరు చేయబడ్డాయని, ఈ పథకంలో భాగంగా ఒక్కొ యూని ట్కు రూ. లక్షల 90వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవ నోపాధి మెరుగుపర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలతో అవకాశాలు కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చిన్నఓబులేసు, ఏపీడీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అచ్చంపేట: లబ్ధిదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సమస్యలు పరిష్కరిస్తాం

- ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

నాగర్‌క ర్నూల్, జూన్ 12: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని సమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కిష్టారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నెల్లి కొండ చౌరస్తాలోని ప్రభుత్వ సైన్స్‌డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులతో సమీక్ష నిర్వ హించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని విద్యార్థుల అడ్మి షన్ల పరి స్థితి, మౌలిక వసతుల కొరత, బోధనా సౌకర్యాలు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఎదుర వుతున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కళాశాలలో సమీక్ష నిర్వహించడం జరిగిందని, విద్యార్థులకు నాణ్యా మైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టామని తెలిపారు. సమా వేశంలో వివరించిన ప్రతి సమస్యను సంబంధిత యూనివర్సిటీల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యాపకులతో విద్యార్థుల సమస్యలు, కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఎదురయ్యే పరిపాలన సమస్యలను తెలుసుకున్నారు.

స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు

స్కూల్ బస్సులను తనిఖీచేస్తున్న జిల్లా రవాణా శాఖాధికారి

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 12: జిల్లా కేంద్రంలో గురువారం స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై రవాణా శాఖ అధికారి చిన్న బాలునాయక్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబం ధనలకు విరుద్ధంగా స్కూల్, కళాశాల వాహనాలు నడిపే వారిపై చర్యలు చేపడతామని తెలిపారు. ఇప్పటికే 141స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ ఉత్తీర్ణత సాధించాయని, ఇంకా 130 బస్సులు ఫిట్‌నెస్‌కు ఉన్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి బస్సులు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఆయన తోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యా, వైద్యం ఉపాధి కల్పనే లక్ష్యం

లెర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్, జూన్ 12: గ్రామీణ ప్రాంత ప్రజలకు యువతకు విద్యా, వైద్యం ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తోందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వద్ద మండలంలోని 24 గ్రామాలకు చెందిన పలువురు గతేడాది డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో తమ ఫౌండేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 90 మందికి లెర్నింగ్ లైసెన్స్‌లను అందజేశారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ఈ సందర్భంగా లైసెన్స్ తీసు కోవడంతో కలిగే ప్రయో జనాలను వివరించారు. అదేవిధంగా వచ్చే నెల 4 నుంచి 14వరకు కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, శ్రీపతి, శివ, శేఖర్, శ్రీను, గణేశ్, మాలిక్, రమేశ్‌తోపాటు పలువురు ఉన్నారు.

తాసీల్దార్ కార్యాలయం తనిఖీ

కోడేరు, జూన్ 12: మండలంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని గురువారం కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రైతు సదస్సులలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. అర్హులందరికీ భూ భారతిలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారికి న్యాయం చేయాలన్నారు. అనంతరం మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటి వివరాలను అడిగి తెలసుకున్నారు. డీటీ వెంకటేశ్, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆర్ఐలు మహేశ్, జంబులయ్య పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

మండలంలోని మైలారంలో విద్యుత్ సబ్‌స్టే షన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని తాసీల్దార్ విజయ్‌కుమార్ గురువారం పరిశీలించారు. అదేవి ధంగా స్థానిక మహా త్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను తాసీల్దార్ సందర్శించారు. ఆయనతోపాటు ఆర్ ఐమహేశ్ తదితరులు ఉన్నారు.

నల్లబెల్లం పట్టివేత

లింగాల, జూన్ 12: అక్రమంగా నిల్వ ఉంచిన నల్ల బెల్లాన్ని పట్టు కొని వ్యక్తిపై కేసు న మోదు చేసిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని మల్లోని చెరువుతండాకు చెందిన కాట్రావత్ లక్ష్మన్ తన వ్యవసాయపొలంలో గడ్డివాములో అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం మేరకు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో 20 బస్తాల నల్ల బెల్లం, ఐదు కేజీల పట్టికను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసున మోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అధికారులకు నెమలి అప్పగింత

వెల్దండ, జూన్ 12: మండలంలోని నారాయణపూర్‌లో మాజీ సర్పంచ్ అంజి నాయక్ పొలంలో గాయపడి ఉన్న జాతీయ పక్షి నెమలిని అటవీశాఖ అధికారులకు గురువారం అప్పగించారు. అనంతరం గాయపడ్డ నెమలిని మండలంలో పశు వైద్యశాలలో చికిత్స చేయించారు. అటవీశాఖ బీట్ ఆఫీసర్ లలిత తదితరులు ఉన్నారు.

వ్యవసాయంపై రైతులకు అవగాహన

రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు

కొల్లా పుర్ రూరల్, జూన్ 12: మండలంలోని చుక్కాయిపల్లి, కుడికిల్ల గ్రామాల్లో రైతులకు పంటలసాగుపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు యూరియా వాడకం తగ్గించాలని, నూతన పద్ధతులను అవల భించాలని, నాణ్యా మైన విత్తనాలను వేసుసుకోవాలని సూచించారు. పాలెం శాస్త్రవేత్త శంకర్ మాట్లాడుతూ.. మామిడిలో పండు ఈగ, తేనే మంచు, పురుగు నివార ణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం కుడి కిల్లలో నిర్వహించిన వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి, నూతన పద్ధతులను అవలంభించాలని వివరించారు. వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ

కల్వకుర్తి, జూన్ 12: ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన మెడికల్ కిట్లను గురువారం మండలంలోని గుండూరు, యంగంపల్లి గ్రామాల్లో గర్భిణులకు బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. గర్భిణులకు మందులు అందించడంలో భాగంగా బీఆర్ఎస్ నాయకుడు ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చేయూత అందించడం గొప్ప విషయమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యలత కాటన్‌మిల్లు గుర్తింపు కార్మిక అధ్య క్షుడు సూర్యప్రకాశ్‌రావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్య క్షుడు గణేశ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య, కృష్ణయ్య, నాగేంద్రం, భీరప్ప, నాగయ్య, రాములు, యాద గిరి రెడ్డి, వెంకట య్య, జంగయ్య, లక్ష్మీకాం తరెడ్డి, లక్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివ, అంజయ్య పాల్గొన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వంగూరులో తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్

- విద్యా కమిషన్ చైర్మన్ మురళి

వంగూరు, జూన్ 12: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను తొలి పబ్లిక్ స్కూల్‌గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకు నూరి మురళి, కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. వంగూ రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మార్చడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో నిర్వ హించిన సమావేశానికి వారు ముఖ్యఅతి థిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మారుస్తూ ఈ నూతన విద్యా సంవత్సరం నుంచే ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశామన్నారు. మెరు గైన విద్యా ఫలి తాలను పొందెందుకు పూర్తి స్థాయిలో పని చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. డీఈవో రమేశ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేశ్, ఆర్డీవో శ్రీను, ఎంపీడీవో బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ తవ్వకాలు నిలిపివేయాలి

మైనింగ్ ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చార కొండ, జూన్ 12: మండలంలోని సిరుసనగండ్ల శివారులో సర్వే నెంబర్ 182లో బ్లాక్‌గ్రానైట్ తవ్వకాలను నిలిపివేయాలని, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు గురువారం జిల్లా కేంద్రంలో మైనింగ్ ఏడీకి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అనుమ తులు రద్దు చేసి పర్యావరణ పరిర క్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీసా చట్టం కమిటీ వాయిదా

బల్మూరు, జూన్12: మండలంలోని బల్మూరులో గురువారం పీసా చట్టం కమిటీ వేయడానికి వచ్చిన అధికారులు కోరం లేక పోవడంతో వాయిదా వేసినట్లు పీసా కమిటీ జిల్లా కో–ఆర్డినేటర్ లలిత గురువారం తెలిపారు. కమిటీ గ్రామస్తులు, గిరి జనులు సహకరించా లన్నారు.

విద్యుదాఘాతంలో గేదె మృతి

బిజినేపల్లి, జూన్ 12: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గేదెమృతి చెందిన ఘటన మండలంలోని ఖానాపూర్‌లో గురువారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానా పుర్‌కు చెందిన రైతు గొల్ల శ్రీను ప్రతినిత్యం లాగానే తన గేదెలను పొలంవద్ద మేపడానికి తీసు కెళ్లడం జరి గిందన్నారు. ఈక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్‌షా క్‌కు గురై అక్కడి కక్కడే మృతిచెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారు రూ. 70వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

విరాళం అందజేత

అచ్చంపేట రూరల్, జూన్12: ఉమా మహేశ్వరాలయంలో జరుగు నిత్యాన్నాదానానికి గురువారం సిద్దిపేట జిల్లా పార్వతీపూరం గ్రామానికి చెందిన సింగంశెట్టి శ్రావణి, సైదయ్య దంపతులు రూ. 25116 విరాళం అంద జేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ బీరం మాధవ రెడ్డి ఈవో శ్రీనివాసరా వులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న భక్తులు

బాల, బాలికలు విధిగా చదువుకోవాలి

- జిల్లా సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ నసీం సుల్తానా

మాట్లాడుతున్న నసీం సుల్తానా

నాగర్‌క ర్నూల్ టౌన్, జూన్ 12: బాల, బాలికలు విధిగా చదువుకోవాలని జిల్లా సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ నసీం సుల్తానా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూన్ 12న అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం జరు పుకుంటామన్నారు. 14 సంవత్సరాల వయస్సులోపు బాల బాలికలు విధిగా పాఠశాలల్లో చదువుకోవాలన్నారు. 14 సంవత్సరాల పిల్లలను ఎవ రైనా పనిలో ఫ్యాక్టరీలలో, ఇటుక బట్టీలలో ఇతర పనులలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కోవడం జరుగు తుందని, బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన బాల, బాలికలు ఆట, పాటలకు దూరమై సరైన పోషకా హారం అందక పని ప్రదేశాల్లో మగ్గిపోతున్నారన్నారు. బాల బాలికలు చదువుపై శ్రద్ధ పెట్టి మన లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా చదువుతూ మంచి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసో సియేషన్ అధ్య క్షుడు రవికాం త్‌రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరాం, హెచ్ఎం లత, ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.

విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేయడమే ధ్యేయం

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న చారకొండ వెంకటేశ్

వెల్దండ, జూన్ 12: విద్యావ్యవస్థలో ప్రక్షాళన చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని విద్యా కమిషన్ మెంబర్ చార కొండ వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని కొట్ర గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో రాజీపడే ప్రసక్తే ఉండొద్దని సూచించారు.

ప్రధానంగా పాఠశాలల్లో ఉపాధ్యా యులు సమయపాలన పాటించడం లేదని ఆరోప ణలు విని పిస్తున్నాయని, అలాంటివి జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యుడు విశ్వే శ్వరరావు, హెచ్ఎం ప్రేమకుమారి, ఉపాధ్యా యులు రామారావు, చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్ చార్జీలు తగ్గించాలని ఆందోళన

అచ్చంపేటరూరల్, జూన్ 12: ప్రభుత్వం పెంచిన బస్‌పాస్ చార్జీలను తగించాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. నియోజకవర్గ సమితి కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ.. పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చార్జీల పెంపు ద్వారా పేదలకు పెను భారం పడుతుందన్నారు. విద్యార్థులకు సకాలంలో ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వకుండా చార్జీలను పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, తిరుపతయ్య, లక్ష్మణ్, శివరాజు, రాములు, రామకృష్ణ, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

సన్మానిస్తున్న నాయకులు

క్రీడల శాఖ మంత్రిని సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

వెల్దండ, జూన్ 12: రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ముదిరాజ్ కులస్తుల సమస్యల పరిష్కారం కృషి చేయాలని ఆయన మంత్రికి వివరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర ఉప అధ్యక్షుడు బల్ల సత్తయ్య, రాష్ట్ర కార్యదర్శి యాదయ్య, నూకం వెంకటయ్య ఉన్నారు.

కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన

చారకొండ: పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

లింగాల: పుస్తకాలను పంపిణీ చేస్తున్న హెచ్ఎం కొండయ్య

- డీఈవో రమేశ్‌కుమార్

చార కొండ, జూన్ 12: కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన ఉంటుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషిచే యాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జెడ్పీఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందుతుందని, ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. బడిబాటలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యా యులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్, జీహె చ్ఎం భగవాన్ రెడ్డి, ఉపాధ్యాయులు యాద గిరి, కమలాకర్‌రావు, రామకృష్ణపాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జూన్ 12: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం పాఠశాలలో విద్యార్థులు స్వల్పంగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాగతం పలికారు. అలాగే లింగసానిపల్లిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు.

లింగాలలో..

లింగాల, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. లింగాల, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్ఎం కొండయ్య, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, జూన్12: వేసవి కాలం సెలవులు ముగియడంతో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. అదేవి ధంగా ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య, నోట్‌పుస్తకాలు, ఏక రూపు దుస్తులను విద్యార్థులకు అంద జేశారు. మండలంలోని బొమ్మనపల్లి, శివారు తండా పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యా యులు పాఠశాలలోకి స్వాగతం పలికారు. ఐనోల్ జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం బాలస్వామి, ఉపాధ్యా యులు శ్రీనివా స్‌గౌడ్, నాగరాజు, రాములు, బాల్‌రాం పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జూన్ 12: మండలంలోని శాయిన్‌పల్లి, వడ్డెమాన్ గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం డీటీ తాసీల్దార్ రవికుమార్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హన్మంత్‌రెడ్డి, చంద్రమో హన్ రెడ్డి, లక్ష్మిపతి, పర మేశ్వరయ్య, కృష్ణ కుమార్, నాగిరెడ్డి, కృష్ణవేణి, శివకుమార్ ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జూన్ 12: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధా నోపా ధ్యా యులు, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, జూన్ 12: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు గురువారం నుంచి పున:ప్రారంభమయ్యాయి. విద్యార్థులు మొదటిరోజు పాఠశాలలకు వచ్చేందుకు మొగ్గుచూపలేదు. అన్ని పాఠశాలల్లోనూ మందకొడిగా హాజరయ్యారు. గురువారం పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉపా ధ్యాయులు స్వాగతం పలకాలన్న విద్యార్థుల సంఖ్య పాఠశాలల్లో అంతగా కనిపించలేదు. కొన్ని పాఠశాలల్లో తొలిరోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, జూన్12: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎంపీడీవో కృష్ణయ్య ఏకరూప దుస్తులతోపాటు పాఠ్యపుస్తాకాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్సై కృష్ణదేవ, ఎంపీవో లక్షణ్ నాయక్ పాల్గొన్నారు.

చెత్త తీసే పనులను పరిశీలిస్తున్న జాయింట్ డైరెక్టర్

ప్రణాళిక పనుల పరిశీలన

కల్వకుర్తి, జూలై 12: కల్వకుర్తి మున్సిపాలిటీలో వంద రోజుల పట్టణ ప్రగతి ప్రణా ళికలో భాగంగా గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రే షన్ జాయింట్ డైరెక్టర్ నారాయ ణరావు పరిశీలించారు. వార్డులలో తిరుగుతూ కాలనీవాసులతో మాట్లాడారు.. మురుగుకాల్వలలో పేరుకుపోయిన చెత్తను తొల గించడంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీఆర్‌సీసీ సెంటర్‌ను పరి శీలించారు మున్సిపల్ కార్యాయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వ హించారు. వందశాతం ఆస్తిపన్ను వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఏఈ షబ్బీర్, మేనేజర్ రాజకుమారి, శానిటరీ ఇన్స్ పెక్టర్ రంగన్న, వార్డు ఆఫీసర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలను రద్దుచేయాలి

ఎంఈవోకు ఫిర్యాదుస్తున్న దార శేఖర్

కొల్లా పుర్ రూరల్, జూన్ 12: పట్టణంలోని ప్రభుత్వ అనుమతిలేని పాఠశాలలను మూసివేయాలని బీఆర్ఎస్ విద్యార్థి జిల్లా నాయకుడు దార శేఖర్ ఎంఈవో ఇమాన్యూయెల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో ప్రచారం చేసుకుని విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, అనుమతి లేని పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహ్మద్‌సోహెల్, మాసూం బాబా, శివ, జయరాం, శ్రీమాన్ పాల్గొన్నారు.

ఇండ్లకు భూమిపూజలు

బల్మూరు, జూన్ 12: తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు గురువారం మండలంలోని ఆయా గ్రామల్లో హౌసింగ్ అధికారులు ఇండ్లకు భూమిపూజ పనులు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే ఇండ్లు నిర్మాణం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వెంక టరెడ్డి, రాధకృష్ణ, కాశన్న యాదవ్, వెంకటయ్య, శ్రీనయ్య ఉన్నారు.

బీసీలకు మరోసారి మోసం

కొల్లా పుర్ రూరల్, జూన్ 12: రాష్ట్ర జనా భాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మూడు మంత్రి పదవులు ఇచ్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్య క్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆరోపించారు. గురువారం పట్ట ణంలోని ఏర్పాటుచే సిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీల జనాభా అతమంత్రి వర్గంలో బీసీలకు సరి యైన ప్రాధాన్యత లేదన్నారు. మంత్రి పదవులు అగ్రవర్ణాలకు ఇచ్చి నామమాత్రపు పదవులు బీసీలకు ఇచ్చారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించకుండా రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన మంత్రి పద వులు అగ్రవర్ణాలకు అప్పగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సామా జిక న్యాయం పాటించక పోతే రాబోయే రోజుల్లో ఓటు హక్కు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

తాడూరు, జూన్ 12: రైతులకు రైతు భరోసా, రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అంతటి కాశన్న అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ కృష్ణవేణికి అందజేశారు. కార్యక్రమంలో కుర్మయ్య, రాములు, చంద్రయ్య, వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

తిమ్మాజిపేట కేజీబీవీ అప్‌గ్రేడ్

- ఈ సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు

తిమ్మాజిపేట, జూన్ 12: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల అప్‌గ్రేడ్ అయ్యింది. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ మీడియట్ తరగతులను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో ఈ సారి జూనియర్ ఇంటర్ కోర్సులు ప్రారంభిస్తున్నారు. మొదటగా ఎంపీహె చ్‌డబ్ల్యు, సీఈసీ (ఇంగ్లీష్ మీడియం)లలో అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు ఎస్‌వో సుజాత తెలిపారు. ఇందుకోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

కల్వకుర్తి రూరల్, జూన్12: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు కల్పించి వారి విద్యా భివృద్ధికి కృషి చేయాలని పీడీఎస్ నాయకులు ఎంఈవో శంకర్‌నాయ క్‌కు గురువారం వినతిని అంద జేశారు. అదేవి ధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వ హిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ఎమ్మా ర్సీ కార్యాలయంలో ఎంఈవోకు వినతిని అంద జేశారు. నా యకులు సంతో ష్‌కుమార్, నితిన్, మల్లేశ్, సాయివిష్ణు ఉన్నారు.

కాళేశ్వరం నిర్మించి నీరందిస్తే వేధింపులా?

వంగూరు, జూన్ 12: గత బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి లక్షల ఎకరాలకు సాగు నీరందించి రైతును రాజు చేస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులు చేపట్టడం ఎంత వరకు న్యాయమని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మందా రాజేందర్ రెడ్డి గురువారం ప్రకటనలో మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలను అమలు చేయ టేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వీలుగా కాళేశ్వరం కమిషన్ పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్న విషయం మరవొద్దన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

కల్వకుర్తి రూరల్, జూన్ 12: మండలంలోని మా ర్చాల, తాండ్ర గ్రామాల్లో గురువారం తాసీల్దార్ ఇబ్రహీం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో 69 దరఖాస్తులను స్వీకరించినట్లు తాసీల్దార్ తెలిపారు. అదేవి ధంగా శుక్రవారం పట్ట ణంలోని మోడల్ డిగ్రీ కళాశాల సమీపంలోని రైతువేదికలో, మండలంలోని తర్నికల్ గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సు నిర్వ హిస్తునట్లు తాసీల్దార్ తెలిపారు.

బల్మూరులో..

బల్మూరు, జూన్ 12: గ్రామాల్లో భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తాసీల్దార్ శ్రీకాంత్ అన్నారు.